# శుద్ధి చేయువాని అగ్ని



ఆశిష్ రాయచూర్

**ఉచిత పంపిణీకి మాత్రమే**
ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ ఔట్రీచ్, బెంగుళూరు, ఇండియా ద్వారా ముద్రించబడింది
మరియు పంపిణీ చేయబడింది.
ప్రస్తుత ముద్రణ: 2023

**సంప్రదింపు సమాచారం**
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

ఫోన్: +91-80-25452617
ఇమెయిల్: **bookrequest@apcwo.org**
వెబ్‌సైట్: **apcwo.org**

ప్రత్యేకంగా సూచింపబడితే తప్పించి, అన్ని వాక్య భాగాలు పరిశుద్ధ గ్రంథము, తెలుగు పాత వెర్షన్ బైబిల్(O.V. బైబిల్) నుండి తీసుకోబడ్డాయి. కాపీరైట్ © 2016 బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా. అనుమతి ద్వారా ఉపయోగించబడింది. (BSI) అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

**ఆర్థిక భాగస్వామ్యం**
ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యులు, భాగస్వాములు మరియు స్నేహితుల ఆర్థిక సహకారం ద్వారా ఈ ప్రచురణ యొక్క ఉచిత పంపిణీ సాధ్యమైంది. మీరు ఈ ఉచిత ప్రచురణ ద్వారా సంపన్నులైతే, ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత ప్రచురణల ముద్రణ మరియు పంపిణీకి సహాయం చేయడానికి ఆర్థికంగా సహకరించమని మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. దయచేసి **apcwo.org/give**ని సందర్శించండి లేదా మీ సహకారాన్ని ఎలా అందించాలో ఈ పుస్తకం వెనుక ఉన్న “**ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి**” పేజీని చూడండి. ధన్యవాదాలు!

**ఉచిత వనరులు మరియు సంబంధిత వెబ్‌సైట్‌లు**
**ప్రసంగాలు:** apcwo.org/sermons | **పుస్తకాలు:** apcwo.org/books | **చర్చి యాప్:** apcwo.org/app
**బైబిల్ కళాశాల:** apcbiblecollege.org | **ఇ-లెర్నింగ్:** apcbiblecollege.org/elearn
**కౌన్సెలింగ్:** chrysalislife.org | **సంగీతం:** apcmusic.org
**పరిచారకుల సహవాసం:** pamfi.org | **ఎ.పి.సి వరల్డ్ మిషన్స్:** apcworldmissions.org

(Telugu – The Refiner’s Fire)

# శుద్ధి చేయువాని అగ్ని

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | పనిలో ఉన్న శుద్ధీకరణ చేయువాడు | 1 |
| 2. | శుద్ధీకరణ కోసం అగ్ని | 4 |
| 3. | పరీక్షించడం కోసం అగ్ని | 6 |
| 4. | ఏది అగ్ని? | 8 |
| 5. | ప్రతివానికి ఉప్పసారము అగ్నివలన కలుగును | 14 |
| 6. | మనం అగ్ని గుండా నడచినప్పుడు | 16 |
| 7. | దాని మొత్తం విలువ | 18 |

# 1

# పనిలో ఉన్న శుద్ధీకరణ చేయువాడు

**జెకర్యా 13:9**
**ఆ మూడవభాగమును నేను అగ్నిలోనుండి వెండిని తీసి శుద్ధపరచినట్లు శుద్ధపరతును. బంగారమును శోధించినట్లు వారిని శోధింతును; వారు నా నామమునుబట్టి మొఱ్ఱపెట్టగా నేను వారి మొఱ్ఱను ఆలకింతును. వీరు నా జనులని నేను చెప్పుదును, యెహోవా మా దేవుడని వారు చెప్పుదురు.**

**కీర్తనలు 66:10-12**
**10దేవా, నీవు మమ్మును పరిశీలించియున్నావు.**
**వెండిని నిర్మలము చేయురీతిగా మమ్మును నిర్మలులను చేసియున్నావు.**
**11నీవు బందీగృహములో మమ్ము ఉంచితివి**
**మా నడుములమీద గొప్పభారము పెట్టితివి.**
**12నరులు మా నెత్తిమీద ఎక్కునట్లు చేసితివి**
**మేము నిప్పులలోను నీళ్లలోను పడితిమి**
**అయినను నీవు సమృద్ధిగలచోటికి మమ్ము రప్పించియున్నావు.**

స్వర్ణకారుడైనా లేదా వెండి పనివాడైనా, స్వచ్ఛమైన లోహాన్ని దాని మిశ్రమం నుండి ఎలా వేరు చేయాలో తెలిసినవాడే నిష్ణాతుడైన శుద్ధి చేయువాడు. అతను శుద్ధి చెసే కుండ లేదా కొలిమిలో మిశ్రమ లోహాన్ని కరిగిస్తాడు. వెండిని శుద్ధి చేసే ప్రక్రియలో మిశ్రమ లోహంలో సీసం కలుపుతాడు. మిశ్రమం తీసివేయబడుతుండగా సీసం వినియోగించబడుతుంది. వ్యర్థాన్ని, అంటే అశుద్ధతను తొలగించిన తర్వాత, లోహాన్ని ఉపయోగకరమైన మరియు అలంకార వస్తువులుగా మార్చవచ్చు. ఈ ప్రక్రియలో పూత పూయడం, సుత్తితో కొట్టడం, పొరపై పొరగా చేర్చి నిర్మించడం మొదలైన పద్ధతులు ఉంటాయి. మిశ్రమ లోహాన్ని/ఖనిజాన్ని శుద్ధి చేయడంలో అగ్ని అవసరం.

దేవుడు తన ప్రజలను శుద్ధి చేసే వ్యక్తి అని బైబిల్ బోధిస్తుంది. "*వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్లు కూర్చునియుండును.*

*లేవీయులు నీతిని అనుసరించి యెహోవాకు నైవేద్యములు చేయునట్లు వెండి బంగారములను నిర్మలము చేయురీతిని ఆయన వారిని నిర్మలులను చేయును."*(మలాకీ 3:3). ఈ ప్రక్రియ భవిష్యత్తులో దేవుడు తన ప్రజల మధ్య చేయబోయే పనిని సూచిస్తున్నప్పటికీ, ఈ రోజు మరియు ఈ గడియలో కూడా దేవుడు తన ప్రజలను శుద్ధి చేయగోరుతున్నాడని మనం వాక్యం ద్వార అర్థం చేసుకోగలము. శుద్ధీకరణ ప్రక్రియకు అగ్ని ఉపయోగించడం అవసరం. అగ్నిని శుద్ధి చేయడానికి మరియు లోహం యొక్క స్వభావాన్ని పరీక్షించడానికి ఉపయోగిస్తారు. దేవుడు తన ప్రజలను పంపే శుద్ధీకరణ ప్రక్రియలో అగ్నిని ఉపయోగిస్తాడు. బాప్తిస్మమిచ్చు యోహాను యేసును పరిచయం చేసినప్పుడు, యేసు పరిశుద్ధాత్మ మరియు అగ్నితో ప్రజలకు బాప్తిస్మము ఇవ్వడానికి వచ్చాడని చెప్పాడు. "*మారుమనస్సు నిమిత్తము నేను నీళ్లలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను; అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటె శక్తిమంతుడు; ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను; ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును."* (మత్తయి సువార్త 3:11)

"శుద్ధి" అనే హీబ్రూ పదం '*త్సారాఫ్,*' అంటే "కరిగించడం," "శుద్ధి చేయడం," "అగ్ని ద్వారా పరీక్షించబడడం," "పరిశీలించడం," మరియు "పరీక్షించడం" అని అర్థం. విలువైన లోహాల నుండి మలినాలను తొలగించి కరిగించె ప్రక్రియను సూచించడానికి ఈ క్రియ ఉపయోగించబడుతుంది. దేవుడు తన ప్రజలను శుద్ధి చేయడానికి ఉపయోగించే అగ్ని ఏమిటో తెలుసుకోవడానికి మనం లేఖనాలను పరిశీలిద్దాము. దేవునికి తమను తాము సమర్పించుకున్న వారి హృదయాలలో మరియు జీవితాలలో దేవుడు పనిచేసే మార్గాల గురించి తెలుసుకోవడం ఉత్తేజకరమైనది. దేవుని పని మరియు ఆయన ప్రజలతో వ్యవహరించే విధానాల గురించి మనం ఎంత ఎక్కువగా తెలుసుకుంటే, మనల్ని మనం ఆయనకు సమర్పించుకోవడం మరియు ఆయనతో కలిసి నడవడం అంత సులభంగా ఉంటుంది. ఆయన మార్గాల గురించి మనకు తెలియనప్పుడు మాత్రమే మనం మొండిగా ఉండి మన స్వంత మార్గాలను కోరుకుంటాము. మన దేవుడు తన

ప్రజలను శుద్ధి చేసేవాడని గుర్తించడానికి ఆయన మనకు దయను చూపుతాడు. కళంకమైనను ముడతయైనను లేని సంఘము కోసం యేసు వస్తాడు. దీనికి తప్పనిసరిగా శుద్ధీకరణ ప్రక్రియ అవసరం. ఈ పుస్తకం దేవుని మార్గాలు మరియు ఉద్దేశాల గురించి మనల్ని మరింత జ్ఞానవంతం చేస్తుంది.

# 2

# శుద్ధీకరణ కోసం అగ్ని

**కీర్తనల గ్రంథము 51:6**
**నీవు అంతరంగములో సత్యము కోరుచున్నావు ఆంతర్యమున నాకు జ్ఞానము తెలియజేయుదువు.**

అగ్ని శుద్ధికి చిహ్నం. అది స్వచ్ఛత మరియు పరిశుభ్రతను కలిగి ఉంటుంది. ఇశ్రాయేలు ప్రజలు యుద్ధానికి వెళ్లి వారి కొల్లసొమ్మును తిరిగి తీసుకువచ్చినప్పుడు, అగ్నికి నిలబడగల ప్రతిదీ అగ్ని గుండా వెళ్ళాలని దేవుడు వారికి సూచించాడు. "*అనగా అగ్ని చేత చెడని సమస్త వస్తువులనుమాత్రము అగ్ని లో వేసి తీయవలెను;...*" (సంఖ్యాకాండము 31:23అ) అని అన్నాడు. అగ్ని, దాని గుండా వెళ్ళే ప్రతిదానిపై శుద్ధీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది.

దేవుడు మన అంతర్గత భాగాలలో—మానవుని అంతర్గతంలో సత్యాన్ని కలిగి వుండాలని కోరుకుంటాడు, అని బైబిల్ మనకు బోధిస్తుంది. హీబ్రూలో "సత్యం" అంటే "నిశ్చయత," "స్థిరత్వం," మరియు "విశ్వసనీయత" అని అర్థం. ఇది విశ్వసనీయత, దృఢత్వం మరియు ఆధారపడదగిన భావాన్ని తెలియజేస్తుంది. దేవుడు ఈ లక్షణాలతో కూడిన వ్యక్తులను కోరుకుంటున్నాడు—సత్యం కలిగిన ప్రజలు, రాజ్యం యొక్క శాశ్వతమైన సంపదలను అప్పగించగల నమ్మకమైన వ్యక్తులు, ఈ రోజు మరియు గడియలో దేవుని కోసం నిలబడటానికి ఆధారపడదగిన వ్యక్తులు.

దేవుని ప్రజలు పాపం చేసి దుష్టత్వంలో సంచరించినప్పుడు, "*నా హస్తము నీమీద పెట్టి క్షారము వేసి నీ మష్టును నిర్మలము ('త్సారాఫ్,' శుద్ధి) చేసి నీలో కలిసిన తగరమంతయు తీసి వేసెదను.*"(యెషయా 1:25) అని దేవుడు అన్నాడు . ఈ సందర్భంలో, "మలినం" మరియు

“మిశ్రమం” పాపాన్ని సూచిస్తాయి. మరోసారి, దేవుడు శుద్ధీకరణ చేయువాని పనిని ఆయన తన ప్రజల మధ్యకు తీసుకురాబోయే శుద్ధీకరణను సూచించడానికి ప్రతీకాత్మకతనుగా ఉపయోగిస్తున్నాడు. యిర్మీయా గ్రంథంలో కూడా ఇలాంటి వాక్యాని మనం చూస్తాము.

**యిర్మీయా 9:6,7**
**6నీ నివాసస్థలము కాపట్యము మధ్యనే యున్నది, వారు కపటులై నన్ను తెలిసికొననొల్లకున్నారు; ఇదే యెహోవా వాక్కు.**
**7కావున సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు— ఆలకింపుము, వారిని చొక్కము చేయునట్లుగా నేను వారిని కరగించుచున్నాను, నా జనులనుబట్టి నేను మరేమి చేయుదును?**

దేవుడు తన ప్రజలను అగ్ని గుండా తీసుకువస్తాడు, తద్వారా ఆయన వారిని శుద్ధి చేయగలడు మరియు వారి అంతరంగాలను సత్యమైన వ్యక్తులుగా మార్చగలడు. “*దేవా, నాయందు శుద్ధహృదయము కలుగజేయుము..*” (కీర్తనల గ్రంథము 51:10అ) అని కీర్తనకారుడు ప్రార్థించాడు. మనల్ని శుద్ధి చేయడానికి మరియు మనల్ని సత్యవంతులుగా చేయడానికి మనం దేవుణ్ణి అనుమతిస్తున్న క్రమంలో ఇది మన ప్రార్థన కూడా అయి ఉండాలి. అంత్య కాలం గురించి దేవదూత దానియేలుకు చెప్పినది చదవడం అద్భుతంగా ఉంది. “*అనేకులు తమ్మును శుద్ధిపరచుకొని ప్రకాశమానులును నిర్మలులును అగుదురు...*” (దానియేలు 12:10అ). నేను శుద్ధి చేయబడి, మరియు నిర్మలులుగా శుద్ధి చేయబడే "చాలామంది"లో ఒక భాగంగా ఉండాలనుకుంటున్నాను. మీరు కూడా పాలిభాగస్థులుగా ఉండాలనుకుంటున్నారని నేను నమ్ముతున్నాను!

# 3

# పరీక్షించడం కోసం అగ్ని

**కీర్తనల గ్రంథము 7:9ఆ**
**హృదయములను అంతరింద్రియములను పరిశీలించు నీతిగల దేవా,**

అగ్ని మన గుణాన్ని పరీక్షించడానికి కూడా చిహ్నంగా ఉంటుంది. విశ్వాసులకు తీర్పు తీర్చబడడం గురించి మాట్లాడేటప్పుడు, అగ్ని ప్రతి ఒక్కరి క్రియలను అవి ఏ విధమైనవో పరీక్షిస్తుందని బైబిల్ చెబుతుంది, (1 కొరింథీయులు 3:13). అగ్ని ఒక పదార్థం యొక్క గుణ గణాలను మరియు దాని నిజమైన స్వభావాన్ని నిర్ణయిస్తుంది. కాబట్టి, మనం నిజంగా ఎలాంటి వ్యక్తులమో—మన హృదయాల్లో నిజంగా ఏముందో చూడటానికి దేవుడు మనల్ని అగ్ని గుండా తీసుకువెళతాడు. అవును! మన హృదయాల ఆలోచనలు మరియు ఉద్దేశాలు దేవునికి తెలుసు. మరియు మన నిజమైన లక్షణాలను పరిశోధించడానికి మరియు పరీక్షించడానికి దేవుడు మనల్ని అగ్ని గుండా పంపడం అనవసరంగా అనిపిస్తుంది. కాని, ఆయన తన ప్రజల హృదయాలను శుద్ధి చేసే అగ్నిలో ఉంచడం ద్వారా పరీక్షిస్తాడని లేఖనం నుండి మనం నేర్చుకుంటాము. *"యెహోవా నీతిమంతులను పరిశీలించును..."* (కీర్తనల గ్రంథము 11:5అ). కొలిమిలో లోహాలు పరీక్షించబడినట్లే, దేవుడు తన ప్రజల హృదయాలను పరీక్షిస్తాడు. *"వెండికి మూస తగినది, బంగారునకు కొలిమి తగినది హృదయ పరిశోధకుడు యెహోవాయే" (సామెతలు 17:3). "నా దేవా, నీవు హృదయ పరిశోధనచేయుచు యథార్థవంతులయందు ఇష్టపడుచున్నావని నేనెరుగుదును;..."* (1 దినవృత్తాంతములు 29:17అ) అని దావీదు తన ప్రార్థనలో ప్రకటించాడు. "పరీక్ష" అనే హీబ్రూ పదం 'నసా' మరియు దీనిని "పరిశోధించు," "నిరూపించు" మరియు "శోధించు" అని కూడా అనువదించబడింది. ఒక వ్యక్తిని పరీక్షించడం, ఆ వ్యక్తి ఎలా స్పందిస్తాడో చూడడం అనే ప్రాథమిక

ఆలోచనను ఇది కలిగి ఉంటుంది.

పాత నిబంధనలో దేవుడు తన ప్రజలను పరీక్షించే మార్గాల గురించి చదవడం చాలా ఆసక్తికరంగా ఉంటుంది.

మోషే అరణ్య ప్రయాణం గురించి మాట్లాడుతున్నప్పుడు ఇశ్రాయేలు ప్రజలకు ఇలా చెప్పాడు...

**ద్వితీయోపదేశకాండము 8:2,3**
**2మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి నీ హృదయములోనున్నది తెలుసుకొనుటకు నిన్ను అణచు నిమిత్తమును అరణ్యములో ఈ నలువది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసికొనుము.**
**3ఆహారమువలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతి మాటవలన నరులు బ్రదుకుదురని నీకు తెలియజేయుటకు ఆయన నిన్ను అణచి నీకు ఆకలి కలుగ జేసి, నీవేగాని నీ పితరులేగాని యెన్నడెరుగని మన్నాతో నిన్ను పోషించెను.**

దావీదు మరియు యిర్మీయా, ఇద్దరూ తమ హృదయాలను దేవుడు పరీక్షించడం గురించి మాట్లాడారు.

**కీర్తనల గ్రంథము 17:3**
**రాత్రివేళ నీవు నన్ను దర్శించి నా హృదయమును పరిశీలించితివి నన్ను పరిశోధించితివి, నీకు ఏ దురాలోచనయు కానరాలేదు నోటిమాటచేత నేను అతిక్రమింపను.**

**యిర్మీయా 12:3**
**యెహోవా, నీవు నన్నెరిగియున్నావు; నన్ను చూచు చున్నావు; నా హృదయము నీ పట్ల ఎట్లున్నది నీవు శోధించుచున్నావు; వధకు ఏర్పడిన గొఱ్ఱలనువలె వారిని హతముచేయుము, వధదినమునకు వారిని ప్రతిష్ఠించుము.**

కీర్తనకారుడు ప్రార్థించినట్లు మనం కూడా ప్రార్థించగలమా?

**కీర్తనల గ్రంథము 26:2**
**యెహోవా, నన్ను పరిశీలించుము(**వెతుకుము**), నన్ను పరీక్షించుము నా అంతరింద్రియములను నా హృదయమును పరిశోధించుము(**శుద్ధి చేయుము**).**

# 4

# ఏది అగ్ని?

**మలాకీ 3:2**
**అయితే ఆయన వచ్చుదినమును ఎవరు సహింపగలరు? ఆయన అగుపడగా ఎవరు ఓర్వగలరు? ఆయన కంసాలి అగ్నివంటివాడు, చాకలివాని సబ్బువంటి వాడు;**

దేవుడు తన ప్రజలను శుద్ధి చేయడానికి ఉపయోగించే "అగ్ని" ఏమిటి? దేవుడు మనలను శుద్ధి చేసి పరీక్షించే "కొలిమి" లేదా "శుద్ధి చేసే కుండ" ఏమిటి? లేఖనాల అధ్యయనం నుండి, మనము మూడు సాధ్యమైన అవగాహనలకు వచ్చాము.

## అగ్ని దేవుని సన్నిధి

**ద్వితీయోపదేశకాండము 4:24**
**ఏలయనగా నీ దేవుడైన యెహోవా దహించు అగ్నియు రోషముగల దేవుడునై యున్నాడు.**

ద్వితీయోపదేశకాండము 4:24 మరియు హెబ్రీయులకు 12:29 లో మన దేవుడు దహించే అగ్ని అని చెప్పుచున్నవి. పాత నిబంధనలో దేవుని సన్నిధికి సంబంధించిన అనేక సూచనలు అగ్ని యొక్క ప్రత్యక్షతకు సంబంధించినవిగా ఉన్నాయి. "*యెహోవా అగ్నితో సీనాయి పర్వతముమీదికి దిగి వచ్చినందున అదంతయు ధూమమయమై యుండెను" (నిర్గమకాండము 19:18అ). "యెహోవా మహిమ ఆ కొండ శిఖరముమీద దహించు అగ్నివలె ఇశ్రాయేలీయుల కన్నులకు కనబడెను*" (నిర్గమకాండము 24:17).

మనము దేవుని సన్నిధిలోకి ప్రవేశించినప్పుడు, దహించే అగ్నియై ఉన్న దేవుని యొక్క సన్నిధిలోకి ప్రవేశిస్తాము. ఈ సందర్భంలో,

"దహించే" అంటే అతని సమక్షంలో ఆమోదయోగ్యం కాని ప్రతిదీ కాల్చివేయబడుతుంది మరియు నాశనం చేయబడుతుంది. దేవుని సన్నిధి దహించే అగ్నివలె చాలా బలంగా ఉన్న సమావేశాలలో మరియు ప్రార్థన సమయాలలో నేను ఉన్నాను. కొన్నిసార్లు మేము చేసినదంతా నిశ్చలంగా ఉండటమే, మా చెంపల మీద కన్నీళ్లు ప్రవహించాయి. దేవుడు మా హృదయాలను శోధించడం, పరిశీలించడం, శుభ్రపరచడం మరియు శుద్ధి చేయడం వంటి లోతైన పనిని చేస్తున్నాడని మాకు తెలుసు. ఈ రోజుకి కూడా మనకి ఈ అనుభవం మరింత ఎక్కువగా కావాలి! దేవుడే స్వయంగా శుద్ధి చేయువారి అగ్ని వంటివాడు. ఆయన సన్నిధిలో ఉండుట వలన మనము శుద్ధి చెయ్యబడతాము.

## అగ్ని దేవుని వాక్యము

యిర్మీయా 23:29అ లో, "*నా మాట అగ్నివంటిదికాదా?*" అని దేవుడు ప్రశ్నిస్తాడు. దేవుని వాక్యం మండే మరియు దహించే అగ్ని లాంటిది. దేవుని వాక్యం మన హృదయాలను శుద్ధి చేస్తుంది మరియు పరీక్షిస్తుంది. అది "*...ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది*" (హెబ్రీయులకు 4:12). పాత నిబంధనలో యోసేపు అనే వ్యక్తి గురించి మనం చదువుతాం. దేవుడు కలల ద్వారా అతనితో మాట్లాడాడు, అతను కలిగి ఉండబోయే అద్భుతమైన భవిష్యత్తును అతనికి చూపించాడు. అయితే, అతన్ని బానిసగా అమ్మి, దూరదేశానికి తీసుకెళ్లారు. అతను తన కుటుంబం నుండి విడదీయబడ్డాడు. మరియు ఆ సుదూర దేశంలో, అతను తన తప్పు లేకుండా చెరసాలలో వేయబడ్డాడు.

**కీర్తనల గ్రంథము 105:17-19**

**17వారికంటె(**ఇశ్రాయేలు ప్రజలు**) ముందుగా ఆయన (దేవుడు) యొకని పంపెను.**
**యోసేపు దాసుడుగా అమ్మబడెను.**
**18వారు సంకెళ్లచేత అతని కాళ్లు నొప్పించిరి**
**ఇనుము అతని ప్రాణమును బాధించెను.**
**19అతడు చెప్పిన సంగతి నెరవేరువరకు**
**యెహోవా వాక్కు అతని పరిశోధించుచుండెను.**

యోసేపు ఇదంతా ఎందుకు అనుభవించాడు? ఒక కారణం ఇక్కడ చెప్పబడింది. దేవుని వాక్యము యోసేపును పరిశోధించి, పరీక్షించెను. దేవుని వాక్యం అగ్నివంటిది—అది పరీక్షిస్తుంది మరియు శుద్ధి చేస్తుంది. దేవుడు మన హృదయాలతో మాట్లాడి, తన వాక్యాన్ని మనలో ఉంచినప్పుడు, ఆ వాక్యం నెరవేరకముందే మనల్ని శుద్ధి చేసి పరీక్షించే పనిని జరిగిస్తుంది.

## అగ్ని అంటే పరిస్థితులు, కష్టాలు మరియు పరీక్షలు

దేవుడు తన ప్రజల హృదయాలను పరీక్షించడానికి పరిస్థితులను ఉపయోగించిన అనేక సందర్భాలు మనకు కనిపిస్తాయి. ఇటువంటి కొన్ని పరిస్థితులలో దేవుడు తన ప్రజల నుండి కేవలం విధేయత మాత్రమే కోరుకున్నాడు. మరికొన్ని అసాధారణమైన పరిస్థితులలో, దేవుని ప్రజలు తమను తాము కనుగొన్నప్పుడు, వారు ఏమి చేస్తారో చూడడానికి దేవుడు "వెనక్కి నిలబడి" చూసాడు. ఇంకా, మరికొన్ని దేవుని ప్రజలను పరీక్షించే మరియు పరిశోధించే అగ్నిపరీక్షలు మరియు బాధల కొలిమిలు.

### *అబ్రహాము*

దేవుడు అబ్రాహామును పరీక్షించి అతని నుండి విధేయతను కోరాడు.

**ఆదికాండము 22:1,2**

**1ఆ సంగతులు జరిగినతరువాత దేవుడు అబ్రాహామును పరిశోధించెను. ఎట్లనగా ఆయన–అబ్రాహామా, అనిపిలువగా అతడు–చిత్తము ప్రభువా అనెను.**
**2అప్పుడాయన–నీకు ఒక్కడైయున్న నీ కుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసికొని మోరీయా దేశమునకు వెళ్లి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒకదానిమీద దహనబలిగా అతని నర్పించుమని చెప్పెను.**

**ఆదికాండము 22:12**

**అప్పుడు ఆయన–ఆ చిన్నవానిమీద చెయ్యివేయకుము; అతని నేమియు చేయకుము; నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెనుతీయలేదుగనుక నీవు దేవునికి భయపడువాడవని యిందువలన నాకు కనబడుచున్నదనెను.**

అబ్రాహాము పరీక్షలో విజయం సాధించాడు!

## దేవుని ప్రజలు

బానిసత్వ భూమి అయిన ఐగుప్తు, దేవుని ప్రజలకు ఇనుప కొలిమి.

**ద్వితీయోపదేశకాండము 4:20**
**యెహోవా మిమ్మును చేపట్టి నేడున్నట్లు మీరు తనకు స్వకీయజనముగా నుండుటకై, ఐగుప్తుదేశములోనుండి ఆ యినుపకొలిమిలోనుండి మిమ్మును రప్పించెను.**

అరణ్యం, మనం ఇంతకు ముందు చూసినట్లుగా, దేవుడు తన ప్రజల హృదయాలను పరీక్షించే ప్రదేశం.

**ద్వితీయోపదేశకాండము 8:2,3**
**2మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి నీ హృదయములోనున్నది తెలుసుకొనుటకు నిన్ను అణచు నిమిత్తమును అరణ్యములో ఈ నలువది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసికొనుము.**
**3ఆహారమువలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతి మాటవలన నరులు బ్రదుకుదురని నీకు తెలియజేయుటకు ఆయన నిన్ను అణచి నీకు ఆకలి కలుగ జేసి, నీవేగాని నీ పితరులేగాని యెన్నడెరుగని మన్నాతో నిన్ను పోషించెను.**

దేవుడు తన ప్రజలకు తాను అందించిన మన్నాను సేకరించడం గురించి వారికి సూచనలు ఇచ్చినప్పుడు వారిని పరీక్షించాడు.

**నిర్గమకాండము 16:4**
**యెహోవా మోషేను చూచి ఇదిగో నేను ఆకాశము నుండి మీ కొరకు ఆహారమును కురిపించెదను; వారు నా ధర్మశాస్త్రము ననుసరించి నడుతురో లేదో అని నేను వారిని పరీక్షించునట్లు ఈ ప్రజలు వెళ్లి ఏనాటి బత్తెము ఆనాడే కూర్చుకొనవలెను.**

దేవుడు కొన్నిసార్లు, ఒక తప్పుడు ప్రవక్త యొక్క మాట అమలులోకి రావడానికి అనుమతించి, తద్వారా అతను తన ప్రజలను పరీక్షించాడు.

**ద్వితీయోపదేశకాండము 13:1-3**
**1ప్రవక్తయేగాని కలలు కనువాడేగాని నీ మధ్యలేచి నీ యెదుట సూచక క్రియనైనను మహత్కార్యమునైనను చేసి**
**2నీవు ఎరుగని యితర దేవతలను అనుసరించి పూజింతము రమ్మని చెప్పినయెడల**

**[3]అతడు నీతో చెప్పిన సూచక క్రియగాని మహత్కార్యముగాని సంభవించినను ఆ ప్రవక్తమాటలను కలలు కనువాని మాటలను వినకూడదు. ఏలయనగా మీరు మీ దేవుడైన యెహోవాను మీ పూర్ణ హృదయముతోను మీ పూర్ణాత్మతోను ప్రేమించుచున్నారో లేదో తెలిసికొనుటకు మీ దేవుడైన యెహోవా మిమ్మును పరీక్షించుచున్నాడు.**

దేవుడు ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా శత్రువులను అనుమతించి, తద్వారా అతను తన ప్రజలను పరీక్షించడానికి వారిని ఉపయోగించాడు.

**న్యాయాధిపతులు 2:20-23**
**[20]కాబట్టి యెహోవా కోపాగ్ని ఇశ్రాయేలీయులమీద మండగా ఆయన ఈలాగు సెలవిచ్చెను–ఈ ప్రజలు నా మాట వినక, వీరి పితరులతో నేను చేసిన నిబంధనను మీరుదురు**
**[21]గనుక నేను నియమించిన విధిననుసరించి వారి పితరులు నడిచినట్లు వీరును యెహోవా విధిననుసరించి నడుచుదురో లేదో ఆ జనములవలన ఇశ్రాయేలీయులను శోధించుటకై**
**[22]యెహోషువ చనిపోయిన కాలమున శేషించిన జనములలో ఏ జనమును వారి యెదుటనుండి నేను వెళ్లగొట్టను.**
**[23]అందుకు యెహోవా ఆ జనములను యెహోషువ చేతి కప్పగింపకయు శీఘ్రముగా వెళ్లగొట్ట కయు మాని వారిని ఉండనిచ్చెను.**

హిజ్కియా రాజు బబులోను రాయబారులతో ఎదుర్కొన్న పరిస్థితిలో అతని పరీక్షించడానికి దేవుడు అతని విడిచిపెట్టాడు. "*అతని దేశము ఆశ్చర్యముగా వృద్ధినొందుటనుగూర్చి విచారించి తెలిసికొనుటకై బబులోను అధిపతులు అతనియొద్దకు పంపిన రాయబారుల విషయములో అతని శోధించి, అతని హృదయములోని ఉద్దేశమంతయు తెలిసికొనవలెనని దేవుడతని విడచిపెట్టెను.*" (2 దినవృత్తాంతములు 32:31).

"*...ఇబ్బంది కొలిమిలో నిన్ను పరీక్షించితిని*" (యెషయా 48:10) అని దేవుడు తన ప్రజలకు చెప్పాడు. బాధలు (అనారోగ్యం మరియు వ్యాధి కాదు), కష్టాలు మరియు పరీక్షలు మనం పరీక్షించబడే, పరిశోధించబడే మరియు శుద్ధి చేయబడే "కొలిమి" కావచ్చు.

**1 పేతురు 1:6,7**
**[6]ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు గాని అవసరమునుబట్టి**

**నానావిధములైన శోధనలచేత, ప్రస్తుతమున కొంచెము కాలము మీకు దుఃఖము కలుగుచున్నది.**
**[7]నశించిపోవు సువర్ణము అగ్నిపరీక్షవలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటె**
**అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును.**

# 5

# ప్రతివానికి ఉప్పుసారము అగ్నివలన కలుగును

**మార్కు సువార్త 9:49,50**
**49ప్రతివానికి ఉప్పుసారము అగ్నివలన కలుగును.**
**50ఉప్పు మంచిదేగాని ఉప్పు నిస్సారమైనయెడల దేనివలన మీరు దానికి సారము కలుగజేతురు? మీలో మీరు ఉప్పుసారము గలవారై యుండి యొకరితో ఒకరు సమాధానముగా ఉండుడని చెప్పెను.**

అగ్ని, ఆహారంలో ప్రధానంగా రుచి అందించే ఒక పదార్థం (ఉప్పు) వంటిది—అది అభివృద్ధి మరియు పరిపక్వతను ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రక్రియ, అంటే ఉప్పు వేసే ప్రక్రియ, సంరక్షణకారిగా (ఆహారం, కలప లేదా ఇతర పదార్థాలను కుళ్ళిపోకుండా కాపాడేందుకు ఉపయోగించే పదార్థంగా) కూడా పనిచేస్తుంది. అందరికీ ఉప్పుసారము అగ్నివలన కలుగునని యేసు చెప్పాడని గమనించండి. నిప్పుతో ఉప్పుసారము చేసే ప్రక్రియ నుండి ఎవరూ తప్పించుకోలేరు. చాలా మంది క్రైస్తవులు దేవుని ఈ పని గురించి తెలియక తమ జీవితాల్లో ఉప్పుసార ప్రక్రియను దేవుడు ప్రారంభించినప్పుడు అభ్యంతరపడతారు. ఒకరు దేవునితో కొనసాగాలని కోరుకుంటే ఈ ఉప్పుసార ప్రక్రియను ఏదీ ప్రతిఘటించదు లేదా ప్రత్యామ్నాయం చేయలేదని మనం గ్రహించాలి. దేవుడు కోరే ఏకైక విషయం ఏమిటంటే, అతని చేతికి లొంగిపోవడమే. మనం అగ్నితో ఉప్పుసారము నుండి పారిపోయినప్పుడు, మనలో ఉప్పు లోపిస్తుంది. మనం రుచి లేని మనుషులమవుతాము. మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మనం ప్రభావితం చేయలేము.

యేసును ఉదాహరణగా చూడండి. యేసు గురించి ప్రవచనాత్మకంగా మాట్లాడుతూ, లేఖనం ఇలా చెబుతోంది,

**యెషయా 28:16 (1 పేతురు 2:6 కూడా చూడండి)**
**ప్రభువగు యెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడు**
**–సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే**
**అది పరిశోధింపబడిన రాయి అమూల్యమైన తలరాయి**

**బహు స్థిరమైన పునాదియైన మూలరాయియైయున్నది**
**విశ్వసించువాడు కలవరపడడు.**

యేసు ఎలా పరీక్షించబడ్డాడు? మరియు ఇది అతని జీవితంలో ఏ ఉద్దేశ్యానికి ఉపయోగపడింది?

**హెబ్రీయులకు 2:10**
**ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, యెవనివలన సమస్తమును కలుగుచున్నవో, ఆయన అనేకులైన కుమారులను మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమలద్వారా సంపూ ర్ణునిగా చేయుట ఆయనకు తగును.**

హెబ్రీయులకు 5 లో మరోసారి మనం చదువుతాము,

**హెబ్రీయులకు 5:8-10**
**8 ఆయన, కుమారుడైయుండియు తాను పొందినశ్రమలవలన విధేయతను నేర్చుకొనెను.**
**9-10 మరియు ఆయన సంపూర్ణసిద్ధి పొందినవాడై, మెల్కీ సెదెకుయొక్క క్రమములోచేరిన ప్రధానయాజకుడని దేవునిచేత పిలువబడి, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను.**

యేసు కూడా "అగ్నితో ఉప్పసారము" గుండా వెళ్ళవలసి వచ్చింది. యేసు బాధలను సహించవలసి వచ్చింది మరియు దీని ద్వారానే అతను విధేయతను నేర్చుకున్నాడు మరియు మన మోక్షాధిపతిగా అర్హత సాధించాడని నిరూపించుకున్నాడు. అతను అనుభవించిన శ్రమల ద్వారా అతను పరిపూర్ణుడయ్యాడు— పరిపక్వతకు తీసుకురాబడ్డాడు.

# 6

# మనం అగ్ని గుండా నడచినప్పుడు

**యోబు 23:10-12**

**[10]నేను నడచుమార్గము ఆయనకు తెలియును**
**ఆయన నన్ను శోధించిన తరువాత నేను సువర్ణమువలె కనబడుదును.**
**[11]నా పాదములు ఆయన అడుగుజాడలు విడువక నడచినవి**
**నేను ఇటు అటు తొలగక ఆయన మార్గము ననుసరించితిని.**
**[12]ఆయన పెదవుల ఆజ్ఞను నేను విడిచి తిరుగలేదు**
**ఆయన నోటిమాటలను నా స్వాభిప్రాయముకంటె ఎక్కువగా ఎంచితిని.**

బహుశా మీరు అగ్ని మధ్యలో మిమ్మల్ని మీరు కనుగొని ఉండవచ్చు. బహుశా దేవుడు మీ జీవితంలో ఉప్పుసార ప్రక్రియను ప్రారంభించి ఉండవచ్చు—మీరు అగ్నితో ఉప్పుసారము చెయ్యబడతున్నారు. లేదా, ఆ సమయము ఇకపై రావచ్చు మరియు మీ జీవితంలోని ఆ కాలం ఇంకా రాబోతుండవచ్చు. దేవుడు మన జీవితంలో మనలను శుద్ధి చేయువాని అగ్నిలో శుద్ధి చేస్తున్నప్పటి కాలం మరియు సమయంలో మనం ఏమి చేయవచ్చు?

మనకు యోబు ఉదాహరణగా ఉన్నాడు. యోబు చేసిన తప్పు ఏమైనప్పటికీ, మనం అతనిని మెచ్చుకోవాలి మరియు అతని జీవితం నుండి నేర్చుకోవాలి. పరీక్షలను మరియు కష్టాలను అధిగమించి, విజయం సాధించిన వ్యక్తి ఖచ్చితంగా మనకు నేర్చుకోగలిగే కొన్ని విలువైన పాఠాలను కలిగి ఉంటాడు. యోబు తాను వెళ్లే దారి దేవునికి తెలుసునని, అంతా పూర్తయ్యాక బంగారంలా బయటికి వస్తానని ప్రకటించాడు. దేవుడు మనల్ని నడిపించే మార్గం గురించి మనం అలాంటి అవగాహన మరియు దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. అలాంటి సమయంలో, మనం దేవుని వాక్యాన్ని గట్టిగా పట్టుకోవాలి మరియు పక్కకు తొలగిపోకూడదు.

యోబుకు సంబంధించిన మరో ముఖ్యమైన అంశం అతని సహనం. "*...మీరు యోబు యొక్క సహనమునుగూర్చి వింటిరి.*

*ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొని యున్నారు"* (యాకోబు 5:11అ). మీ విశ్వాసం యొక్క పరీక్ష సహనాన్ని ఉత్పత్తి చేస్తుంది మరియు తత్ఫలితంగా, మనము సహనాన్ని పూర్తిగా మనలో పనిచెయ్యడానికి అనుమతిస్తే, మనము కొదువలేనివారుగా పరిపూర్ణంగా మరియు సంపూర్ణంగా ఉంటాము.

**యాకోబు1:2-4**

**[2-3]నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి.**

**[4]మీరు సంపూర్ణులును, అనూ నాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి.**

మనం ఓపికగా ఉన్నప్పడు, దేవుడు మనలో పని చేయడానికి మరియు అతని మంచి ఉద్దేశాన్ని మనలో నెరవేర్చడానికి అనుమతిస్తాము. కాబట్టి మనం వివిధ శోధనలలో పడినప్పడు దానిని ఆనందంగా యెంచుకోవాలి.

యేసు, తాను అనుభవించిన వాటి ద్వారా నేర్చుకొని మనకు ఉదాహరణగా ఉన్నాడు. అలాంటి సమయాలలో దేవుడు మన హృదయాల్లో మాట్లాడే అనేక ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. ఆపై మనం అగ్ని గుండా నడిచినప్పడు కూడా మనం కాల్చబడము, మంటలు మనలను కాల్చవు అని ప్రభువు వాగ్దానం మనకు ఉంది.

**యెషయా 43:2**

**నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును**
**నదులలో బడి వెళ్లునప్పుడు అవి నీమీద పొర్లిపారవు.**
**నీవు అగ్ని మధ్యను నడచునప్పుడు కాలిపోవు, జ్వాలలు**
**నిన్ను కాల్చవు.**

ఆయన అన్నింటిలో మనతో ఉన్నాడు మరియు అందువల్ల, ఏ దుష్టత్వము మనలను అధిగమించదు.

# 7

# దాని మొత్తం విలువ

**సామెతలు 25:4**
**వెండిలోని మష్టు తీసిపేసినయెడల**
**పుటము వేయువాడు పాత్రయొకటి సిద్ధపరచును.**

దేవుని ప్రజలు ఆయన ఆభరణాలు. దేవుడు తన నామానికి భయపడే వారి గురించి ఇలా చెప్పాడు, "*నేను నియమింపబోవు దినము రాగా వారు నావారై నా స్వకీయ సంపాద్యమై యుందురు;...*" (మలాకీ 3:17అ). మనము ఆయన ఆభరణాలుగా తీర్చిదిద్దబడటానికి ముందు, మురికిని తీసివేయాలి. కొన్నిసార్లు, మనం చాలాసార్లు అగ్ని గుండా వెళుతున్నామని దీని అర్థం, "...*అవి మట్టిమూసలో ఏడు మారులు కరగి ఊదిన వెండియంత పవిత్రములు*" (కీర్తనల గ్రంథము 12:6ఆ). కానీ ఏదో ఒక రోజు మనం ఆయన ఆభరణాలుగా తయారవుతామని తెలుసుకోవడం మనలో ఎంత ఆనందం నింపుతుంది! మనం ఆయన మహిమ మరియు స్తోత్రముల కొరకు ఉంటాము. ఆయన మనల్ని బట్టి గర్విస్తాడు మరియు మనల్ని గర్వంగా "ధరించుకుంటాడు".

అపొస్తలుడైన పౌలు ఇలా హెచ్చరించాడు, "*దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము*" (2 తిమోతికి 2:15). శోధనల ద్వారా పరీక్షించబడి, నిలబడిన వారు, యజమాని ఉపయోగానికి తగిన, ఈ అంత్య కాలపు కోతను సేకరించడానికి, దేవుని ఆమోదం పొందిన పనివారిగా తమను తాము కనుగొంటారు. తన ప్రజలను శుద్ధి చేసే వ్యక్తిగా కూర్చున్న ఆయనని ప్రేమించడం మనం నేర్చుకోవాలి.

# నిన్ను ప్రేమించే దేవుడు నీకు తెలుసా?

దాదాపు 2000 సంవత్సరాల క్రితం, దేవుడు మనిషిగా ఈ ప్రపంచంలోకి వచ్చాడు. అతని పేరు యేసు. అతను సంపూర్ణ పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరరూపము దాల్చిన దేవుడు అయినందున, ఆయన చెప్పిన మరియు చేసిన ప్రతిదీ మనకు దేవుణ్ణి వెల్లడి చేసింది. ఆయన పలికిన మాటలు దేవుని మాటలు. ఆయన చేసిన పన ఎన్నో అద్భుతాలు చేశాడు. అతను రోగులను మరియు బాధపడుతున్నవారిని స్వస్థపరిచాడు. అతను గుడ్డివారికి చూపును దయచేసాడు, చెవిటివారికి వినికిడిని ఇచ్చాడు, కుంటివారిని లేవనెత్తి నడిపించాడు మరియు అన్ని రకాల రోగాలను మరియు వ్యాధులను నయం చేశాడు. అతను కొన్ని రొట్టెలను అద్భుతంగా విస్తరింపజేసి ఆకలితో ఉన్నవారికి ఆహారంగా ఇచ్చాడు, తుఫానును శాంతింపజేసాడు మరియు అనేక ఇతర అద్భుతకార్యాలు చేశాడు.

**ఈ కార్యాలన్నీ దేవుడు మంచివాడని, ప్రజలు క్షేమంగా, సంపూర్ణంగా, ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాడని మనకు తెలియజేస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలను తీర్చాలని కోరుకుంటున్నాడు.**

అలాంటప్పుడు దేవుడు మనిషిగా మారి మన ప్రపంచంలోకి అడుగు పెట్టాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనమందరం పాపం చేసి, మనలను సృష్టించిన దేవుని యెదుట అయోగ్యులుగా ఉన్నాము. పాపం వలన పరిణామాలు ఉంటాయి . పాపం అనేది దేవునికి మరియు మానవునికి మధ్య ఉన్న దాటలేని ఒక గొప్ప గోడ లాంటిది. పాపం మనల్ని దేవుని నుండి వేరు చేస్తుంది. అది మనల్ని సృష్టించిన సృష్టికర్తతో సహవాసాన్ని కలిగి ఉండకుండా అడ్డుకుంటుంది. అందుకే, మనలో చాలా మంది ఈ వెలితిని ఇతర విషయాలతో పూరించడానికి ప్రయత్నిస్తాము.

మన పాపాల యొక్క మరొక పరిణామం దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం. దేవుని న్యాయస్థానంలో, పాపానికి శిక్ష మరణం. మరణం అనేది నరకంలో దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం.

కానీ శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విముక్తి పొంది దేవునికి పునరుద్ధరింపబడవచ్చు. ***"ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము."*** **(రోమా 6:23)** అని బైబిల్ చెబుతోంది. యేసు సిలువపై మరణించి సర్వ లోక పాపాలకు పరిహారం చెల్లించాడు. మూడు రోజుల తరువాత, అతను పునరుద్ధరించి (తిరిగి లేచి), అనేకమందికి తనను తాను సజీవంగా ప్రత్యక్షపరచుకొని పరలోకానికి తిరిగి వెళ్ళాడు.

దేవుడు ప్రేమామయుడు మరియు దయగల దేవుడు. ఏ మనిషి కుడా నరకానికి చేరుకోవాలని అతను కోరుకోడు. కాబట్టి, సర్వ మానవ జాతి పాపం మరియు దాని శాశ్వత పరిణామాల నుండి విముక్తినిచ్చే ఒక మార్గాన్ని అందించడానికి ఆయన వచ్చాడు. అతను పాపులను రక్షించడానికి వచ్చాడు—నీ వంటి మరియు నా వంటి వారిని పాపం మరియు శాశ్వతమైన మరణం నుండి రక్షించడానికి వచ్చాడు.

ఈ ఉచిత పాప క్షమాపణను పొందాలంటే, మనం కేవలం ఒక్కటి మాత్రమే చేయాలని బైబిల్ చెబుతోంది—ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై చేసిన దానిని నమ్మి, అంగీకరించి, ఆయనను హృదయపూర్వకంగా విశ్వసించాలి.

**"*ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును...*" (అపొస్తలుల కార్యములు 10:43).**

**"*...యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు.*" (రోమా 10:9).**

మీరు కూడా ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసిస్తే మీ పాపాలకు క్షమాపణ మరియు పాప ప్రక్షాళనను పొందవచ్చు.

ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించాలని మరియు సిలువపై ఆయన మీ కోసం చేసిన కార్యాన్ని మీరు విశ్వసించాలని నిర్ణయించుకోవడంలో మీకు సహాయపడటానికి ఈ క్రింది ప్రార్థన. ఈ ప్రార్థన యేసు మీ కోసం చేసిన దానికి మీ అంగీకారాన్ని తెలియజేయడానికి మరియు మీ పాపాలకు క్షమాపణ మరియు ప్రక్షాళనను పొందడంలో మీకు సహాయం చేస్తుంది. ఈ ప్రార్థన ఒక మార్గదర్శకం మాత్రమే. మీరు మీ స్వంత మాటలలో కూడా ప్రార్థించవచ్చు.

*యేసు ప్రభువా, సిలువపై మీరు నా కోసం ఏమి చేశారో ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. మీరు నా కోసం మరణించారు, మీరు మీ విలువైన రక్తాన్ని చిందించారు మరియు నేను క్షమించబడేలా నా పాపాలకు వెలను చెల్లించారు. నిన్ను విశ్వసించే వారు తమ పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ నాకు చెబుతోంది.*

*ఈ రోజు, నేను నిన్ను విశ్వసించాలని నిర్ణయించుకుంటున్నాను మరియు మీరు నా కోసం సిలువపై మరణించడం మరియు మృతులలో నుండి తిరిగి లేవడం వంటి వాటిని నమ్మి, అంగీకరించాలని నిర్ణయించుకుంటున్నాను. నా స్వంత మంచి పనుల ద్వారా నన్ను నేను రక్షించుకోలేనని నాకు తెలుసు,*

అలాగే మరే వ్యక్తి నన్ను రక్షించలేడు. నేను నా పాపాలకు క్షమాపణ పొందలేను.

ఈ రోజు, మీరు నా కోసం మరణించారని, మీరు నా పాపాలకు వెలను చెల్లించారని, మీరు మృతులలో నుండి తిరిగి లేచారని నేను నా హృదయంలో విశ్వసిస్తున్నాను మరియు నా నోటితో ఒప్పుకుంటున్నాను, మరియు మీపై విశ్వాసం ద్వారా, నేను నా పాపాలకు క్షమాపణ మరియు ప్రక్షాళనను పొందుతున్నాను.

యేసయ్యా, నీకే కృతజ్ఞతలు. నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింత తెలుసుకోవటానికి మరియు నీకు నమ్మకంగా ఉండటానికి నాకు సహాయం చెయ్యి.

ఆమెన్.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

బెంగుళూరు నగరానికి ఉప్పు మరియు వెలుగుగా వుండటం, మన దేశానికి మరియు ఇతర దేశాలకు స్వరంగా వుండటం, మా ఆల్ పీపుల్స్ చర్చ్ యొక్క దర్శనం.

ఆల్ పీపుల్స్ చర్చ్ యేసును ప్రేమించే, వాక్యాన్ని కేంద్రీకరించిన, ఆత్మతో నిండిన, ఒక కుటుంబ చర్చి, ఒక శిక్షణా కేంద్రం, మిషన్స్ మీద దృష్టి ఉంచి ప్రపంచాన్ని చెరుకోవలనుకునే చర్చి.

- ఒక **కుటుంబ చర్చి**గా, మేము క్రీస్తు-కేంద్రీకృత సహవాసంలో ఒక సంఘంగా కలిసి పెరుగుతాము, దేవుని సంఘంగా ఒకరినొకరు ప్రేమతో సంరక్షించుకుంటూ సేవ చేసుకుంటాము.

- ఒక **శిక్షణా కేంద్రం**గా, మేము ప్రతి విశ్వాసిని విజయవంతంగా జీవించడానికి, క్రీస్తువలె పరిణతి చెందడానికి మరియు వారి జీవితం పట్ల దేవుని ఉద్దేశాలను నెరవేర్చడానికి శిక్షణ ఇస్తాము.

- **మిషన్స్ మీద దృష్టి ఉంచె** ఒక చర్చిగా, దేవుని వాక్యం మరియు పరిశుద్ధాత్మ శక్తి యొక్క అద్భుతమైన ప్రదర్శనల ద్వారా యేసు క్రీస్తు యొక్క సువార్తతో మా నగరం, దేశం మరియు ఇతర దేశాలను ఆశీర్వదించడానికి మేము అర్ధవంతమైన పరిచర్య చేస్తాము.

- **ప్రపంచాన్ని చెరుకోవలనుకునే** ఒక చర్చిగా, దేవుని రాజ్యం కోసం తమ ప్రాంతాలను ప్రభావితం చేయగల దైవభక్తిగల నాయకులను మరియు పరిశుద్ధాత్మతో నిండిన చర్చిలను పెంపొందించడానికి మేము స్థానికంగా మరియు ప్రపంచవ్యాప్తంగా సేవ చేస్తాము.

ఆల్ పీపుల్స్ చర్చ్ లో, మేము దేవుని పరిశుద్ధాత్మ అభిషేకం ద్వారా సంపూర్ణ మరియు రాజీపడని దేవుని వాక్యాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నాము. మంచి సంగీతం, సృజనాత్మక ప్రదర్శనలు, అద్భుతమైన విశ్వాస జ్ఞానము, సమకాలీన పరిచర్య పద్ధతులు, సరికొత్త సాంకేతికతలు మరియు ఇతర సంకేతాలు—అద్భుతాలు, సుచక క్రియలు మరియు ఆత్మ సంబంధమైన వరములతో, పరిశుద్ధాత్మ శక్తితో (1 కొరింథీయులకు 2:4,5; హెబ్రీయులకు 2:3,4) దేవుని వాక్యాన్ని ప్రకటించే దేవుడు నియమించిన విధానాన్ని ఎన్నటికీ ప్రత్యామ్నాయం చేయవని మేము నమ్ముతున్నాము. యేసే మా నేపథ్యం, దేవుని వాక్యమే మా విషయ సూచిక, పరిశుద్ధాత్మ యొక్క శక్తి మా పద్ధతి, ప్రజలే మా పిలుపు మరియు మా లక్ష్యం క్రీస్తు వంటి పరిపక్వత.

బెంగుళూరులో మా ప్రధాన స్థావరంతోపాటు, ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశంలో అనేక ఇతర చర్చిలను కలిగి ఉంది. ఆల్ పీపుల్స్ చర్చి స్థానాల యొక్క ప్రస్తుత జాబితా మరియు సంప్రదింపు సమాచారాన్ని పొందడానికి, దయచేసి మా వెబ్‌సైట్ **apcwo.org/locations**ను సందర్శించండి లేదా **contact@apcwo.org**కి ఇమెయిల్ పంపండి.

# ఉచిత ప్రచురణలు

A Church in Revival
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change
Code of Honor
Divine Favor
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God
God Is a Good God
God's Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses-Don't Take Them
Open Heavens
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus
The Night Seasons of Life
The Power of Commitment
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power
The Wonderful Benefits of Speaking in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different
Who We Are in Christ
Women in the Workplace
Work Its Original Design

కొత్త పుస్తకాలు క్రమం తప్పకుండా విడుదలవుతాయి. ఆల్ పీపుల్స్ చర్చ్ క్రిస్టియన్ పుస్తకాలను .PDF, ఆడియో మరియు ఇతర ఫార్మాట్లలో ఉచితంగా డౌన్‌లోడ్ చేయడానికి దయచేసి **apcwo.org/books** ని సందర్శించండి. వీటిలో చాలా పుస్తకాలు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉన్నాయి. ఉచిత ఆడియో మరియు వీడియో ప్రసంగాలు, ఉపన్యాస పాఠాలు మరియు అనేక ఉచిత ఇతర వనరుల కోసం **apcwo.org/sermons** ని కూడా సందర్శించండి.

# క్రిసాలిస్ కౌన్సెలింగ్

క్రిసాలిస్ కౌన్సెలింగ్ మనుషుల జీవితంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు అధిగమించడానికి వ్యక్తిగత సలహాలను అందిస్తుంది. క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది శిక్షణ పొందిన మరియు అనుభవజ్ఞులైన క్రైస్తవ సలహాదారుల నిపుణుల బృందం.

మా సేవలు అన్ని వయసుల వారి కోసం అందించబడతాయి మరియు జీవితంలోని అనేక సవాళ్లను పరిష్కరిస్తాయి.

**యుక్తవయస్కులు**
**వ్యక్తిగత సర్దుబాట్లు**
**సంబంధాల సవాళ్లు**
**విద్యాసంబంధమైన వెనుకబాటు**
**పని సంబంధిత సమస్యలు**
**కుటుంబం / జంటలు: వివాహానికి ముందు, వైవాహిక**
**తల్లిదండ్రులు / పిల్లలు / తోబుట్టువులు / తోటివారు**
**ప్రవర్తన రుగ్మతలు**
**వ్యక్తిత్వ లోపాలు**
**మానసిక / భావోద్వేగ సమస్యలు**
**ఒత్తిడి / ట్రామా**
**ఆల్కహాల్ / మత్తుపదార్థాల దుర్వినియోగం**
**ఆధ్యాత్మిక సమస్యలు**
**జీవిత శిక్షణ**

క్రిసాలిస్ కౌన్సెలింగ్ సేవలకు రుసుములు సరసమైనవి మరియు అందుబాటులో ఉంటాయి.

మా శిక్షణ పొందిన సలహాదారుల బృందంలో ఒకరితో అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేయడానికి:

**వెబ్‌సైట్**: **chrysalislife.org**
**ఫోన్:** +91-80-25452617 or toll-free (భారతదేశంలో) 1-800-300-00998
**ఇమెయిల్**: **counselor@chrysalislife.org**

క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది ఆల్ పీపుల్స్ చర్చి & వరల్డ్ ఔట్రీచ్ యొక్క పరిచర్య.

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చి దాని స్థానిక చర్చి స్వంత సరిహద్దులను దాటి భారతదేశం అంతటా పరిచర్య చేస్తోంది, ప్రత్యేకించి ఉత్తర భారతదేశం. (అ) నాయకులను బలపరచడం, (ఆ) యువకులను పరిచర్యకు శిక్షణ చేయడం మరియు (ఇ) క్రీస్తు శరీరాన్ని నిర్మించడంపై ప్రత్యేక దృష్టి ఉంచుతుంది. యువకుల కోసం అనేక శిక్షణా సదస్సులు మరియు 'క్రైస్తవ నాయకుల సదస్సు' ఏడాది పొడవునా జరుగుతాయి. అదనంగా, వాక్యం మరియు పరిశుద్ధాత్మలో విశ్వాసులను శిక్షణ చేసే ఉద్దేశ్యంతో అనేక వేల ప్రచురణల కాపీలు ఇంగ్లీష్ మరియు ఇతర భారతీయ భాషలలో ఉచితంగా పంపిణీ చేయబడతాయి.

ఒక పర్యాయ బహుమతి లేదా నెలవారీ ఆర్థిక బహుమతిని పంపడం ద్వారా ఆర్థికంగా మాతో భాగస్వామిగా ఉండటానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశం అంతటా ఈ పనిలో మాకు సహాయం చేయడానికి మీరు పంపగల మొత్తం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

"ఆల్ పీపుల్స్ చర్చి"కి చెల్లించాల్సిన చెక్కు / బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా మీరు మీ బహుమతిని మా కార్యాలయ చిరునామాకు పంపవచ్చు. లేదంటే, మీరు మా బ్యాంక్ ఖాతా వివరాలను ఉపయోగించి బ్యాంక్ బదిలీ ద్వారా నేరుగా మీ సహకారాన్ని చెల్లించవచ్చు.

**Account Name:** All Peoples Church
**Account Number:** 50200068829058
**IFSC Code:** HDFC0004367
**Bank:** HDFC Bank, 7M/308 80 Ft Rd, HRBR Layout, Kalyan Nagar, Bengaluru - 560043, Karnataka.

**దయచేసి గమనించండి:** ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశం ఆధారిత బ్యాంక్ ఖాతా నుండి మాత్రమే బ్యాంక్ విరాళాలను ఆమోదించగలదు. మీ సహకారాన్ని అందించేటప్పుడు, కావాలనుకుంటే, మీరు మీ సహకారాన్ని ఉపయోగించాలనుకుంటున్న నిర్దిష్ట అన్ని పీపుల్స్ చర్చి శాఖను సూచించవచ్చు. అదనపు వివరాల కోసం, దయచేసి **apcwo.org/give** ని సందర్శించండి.

అలాగే, దయచేసి మీకు వీలైనప్పుడల్లా మా కోసం మరియు మా పరిచర్య కోసం ప్రార్థించండి.

**ధన్యవాదాలు, దేవుడు మిమ్మును దీవించుగాక!**


## DOWNLOAD THE FREE APP!

*Search for*

"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play




***A daily 5-minute video devotional.***
***A daily Bible reading and prayer guide.***
***5-minute Sermon summary.***
***Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.***
***Resources with sermons, sermon notes, TV programs, books, music and more.***

***IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!***

## ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కళాశాల

**apcbiblecollege.org**

భారతదేశంలోని బెంగుళూరులోని ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజ్ మరియు మినిస్ట్రీ ట్రైనింగ్ సెంటర్, పరిశుద్ధాత్మతో నిండిన, అభిషేకించబడిన, ప్రయోగాత్మక శిక్షణ మరియు పరిచర్య కోసం పరిశుద్ధాత్మ యొక్క మానవాతీతమైన శక్తితో పాటు సిద్ధాంతపరమైన మరియు మేధోపరమైన దేవుని వాక్యంలో ఉత్తమ అధ్యయనాన్ని అందిస్తుంది. దైవిక స్వభావాన్ని, దేవుని వాక్యంలో లోతైన మూలాలను మరియు సంకేతాలు, అద్భుతాలు మరియు అద్భుతాల యొక్క శక్తివంతమైన ప్రదర్శనలను నొక్కిచెప్పే పరిచర్య కోసం ప్రభువుతో సన్నిహిత సంబంధం ద్వార ఒక వ్యక్తిని అభివృద్ధి చేయాలన్నది మా విశ్వాసం.

ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజీ (ఎ.పి.సి-బి.సి)లో, మంచి బోధనతో పాటు, మేము ప్రదర్శనలో దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం మరియు ఉనికిని మరియు దేవుని మానవాతీతమైన పనిని నొక్కిచెబుతున్నాము. అనేకమంది యువకులు మరియు మహిళలు వారి జీవితాలపై దేవుని పిలుపును నెరవేర్చడానికి శిక్షణ పొందారు మరియు పంపబడ్డారు.

మేము మూడు కార్యక్రమాలను(ప్రోగ్రామ్‌లను) అందిస్తున్నాము.

- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో ఒక-సంవత్సరం సర్టిఫికేట్ (C.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో రెండు సంవత్సరాల డిప్లొమా (Dip.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల బ్యాచిలర్స్ (B.Th.)

తరగతులు ప్రతి వారం, **సోమవారం నుండి శుక్రవారం వరకు, భారత కాలమానం ప్రకారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి (UTC+5:30).** మేము మూడు అభ్యాస ఎంపికలను అందిస్తున్నాము.

- **క్యాంపస్‌లో:** క్యాంపస్‌లో వ్యక్తిగత తరగతులకు హాజరవుతారు.
- **ఆన్‌లైన్:** ఆన్‌లైన్‌లో ప్రత్యక్ష ఉపన్యాసాలకు హాజరవ్వండి.
- **ఇ-లెర్నింగ్: apcbiblecollege.org/elearn** ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వీయ-గమన(మీకు వీలైనప్పుడు) అభ్యాసం పొందవచ్చు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి మరియు కళాశాల, పాఠ్యాంశాలు, అర్హత ప్రమాణాలు, ట్యూషన్ ఖర్చుల గురించి మరింత సమాచారం కోసం మరియు దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేయడానికి, దయచేసి **apcbiblecollege.org**ని సందర్శించండి.

దేవునికి తమను తాము సమర్పించుకున్న వారి హృదయాలలో మరియు జీవితాలలో దేవుడు పనిచేసే మార్గాల గురించి తెలుసుకోవడం ఉత్తేజకరమైనది. దేవుని పని మరియు అతని ప్రజలతో వ్యవహరించే విధానాల గురించి మనం ఎంత ఎక్కువగా తెలుసుకుంటే, మనల్ని మనం ఆయనకు సమర్పించుకోవడం మరియు ఆయనతో కలిసి నడవడం అంత సులభంగా ఉంటుంది. అతని మార్గాల గురించి మనకు తెలియనప్పుడు మాత్రమే మనం మొండిగా ఉండి మన స్వంత మార్గాలను కోరుకుంటాము. మన దేవుడు తన ప్రజలను శుద్ధి చేసేవాడని గుర్తించడానికి ఆయన మనకు దయను చూపుతాడు. కళంకమైనను ముడతయైనను లేని సంఘము కోసం యేసు వస్తాడు. దీనికి తప్పనిసరిగా శుద్ధీకరణ ప్రక్రియ అవసరం. ఈ పుస్తకం దేవుని మార్గాలు మరియు ఉద్దేశాల గురించి మనల్ని మరింత జ్ఞానవంతం చేస్తుంది.

**All Peoples Church & World Outreach**
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org